జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 22 | జూన్ | 2026 ◆ పేజీలు : 7

### ప్రజావాణికి అధికారులు

## సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 21, (ప్రజాజ్యోతి) :** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు, కావున సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.



6 లో...

# మరో రామదాసు రావాలా..?

- ప్రకటనలు పూర్తయ్యాయి
- నిధులు విడుదల య్యాయి
- మరి పనులు ఎప్పుడు మొదల వుతాయి..?

దక్షిణ అయోధ్యగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్యక్షేత్రంగా వెలుగొందుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరోసారి అభివృద్ధి చర్చల కేంద్రంగా మారింది. భక్త రామదాసు చరిత్రతో, శ్రీ సీతారాముల దివ్య సాన్నిధ్యంతో ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఈ పుణ్యక్షేత్రం అభివృద్ధి చెందాలని దశాబ్దాలుగా రామభక్తులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.351 కోట్ల మాస్టర్ ప్లాన్ భక్తుల్లో కొత్త ఆశలను రేకెత్తించినప్పటికీ, నెలలు గడుస్తున్నా పనులు టెండర్ల దశను దాటకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో భద్రాద్రి అభివృద్ధి అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి
(భూక్యా రంజిత్ నాయక్)

### చినుకు పడితే...

## చీకటేనా..?




- కార్మిక కాలనీల్లో విద్యుత్ కష్టాలకు అంతం ఎప్పుడూ..?
- రుద్రంపూర్, గౌతంపూర్‌లో తరచూ విద్యుత్ అంతరాయాలు
- దోమలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్న కార్మిక కుటుంబాలు
- మౌనం వీడని యూనియన్లు.. స్పందించని అధికారులు
- శాశ్వత పరిష్కారం కోరుతున్న కార్మిక కుటుంబాలు

**కొత్తగూడెం , జూన్ 21 (ప్రజాజ్యోతి)** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్, గౌతంపూర్ కార్మిక కాలనీల్లో విద్యుత్ సరఫరా సమస్య రోజురోజుకు తీవ్రమవుతోందని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. చిన్న చినుకు పడినా స్వల్ప గాలి వీచినా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం సాధారణంగా మారిందని ఈ పరిస్థితి తమ దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం

మిగతా 2 లో...

## పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవు

- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్




**ఇల్లందు, జూన్ 21 (ప్రజాజ్యోతి)** పార్టీలో గ్రూపు తగాదాలను ప్రోత్సహిస్తూ పార్టీని బదనాం చేస్తున్న వ్యక్తులు ఎంతటి వారైనా ఎంత పెద్ద నాయకులైన ఎంత సీనియర్లైన సహించేది లేదని, అవసరమైతే చర్యలు తప్పవని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ సభ్యత నమోదు, ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇల్లందులో బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, దీన్ని కొందరు వారి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుదోవ

మిగతా 2 లో...

## అభివృద్ధి ఎవరు చేశారో... ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందాం : ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జూన్ 21 (ప్రజాజ్యోతి)** ఇల్లందు నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేశారో ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సవాల్ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది బీఆర్ఎస్ నాయకులు తాను డబ్బులు తీసుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరానని, ఆ తర్వాత పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. అప్పట్లో కేసీఆర్, హరీష్




రావు పిలిపించుకొని ఇల్లందు అభివృద్ధికి రూ. 200 కోట్లు, ఇల్లందు నియోజకవర్గంలోని రోళ్ళపాడు వద్ద రూ. 7వేల కోట్లతో రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఇల్లందు ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని మాట ఇవ్వడం వలన తాను పార్టీ మారడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్ లు తాను

మిగతా 2 లో...

## అభివృద్ధి ఎవరు చేశారో ప్రజాక్షేత్రం లోనే తేల్చుకుందాం: ఎమ్మెల్యే కోరం

(మొదటి పేజీ తరువాయి...)

పొంగులేటి డబ్బులకు అమ్ముడుపోయి పార్టీ మారానని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. వారిలాగా నేను నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవులను పొందలేదని, జనం చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, ఒకసారి జెడ్పీ చైర్మన్‌గా కొనసాగినట్లు పేర్కొన్నారు. తాను టేకులపల్లి మండలం నుంచి జెడ్పీటీసీగా పోటీ చేసి గెలవడం వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ పదవి ఇచ్చారని, బిఆర్ఎస్ హయాంలో జెడ్పీ చైర్మన్ పదవికి ఒక్క రూపాయి బడ్జెట్ కూడా కేటాయించలేదని, కుర్చీకి మాత్రమే పరిమితమయ్యారని గుర్తు చేశారు. ఎంతోమంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు వారి ఊరు అభివృద్ధి కోసం తనను బడ్జెట్ కేటాయించాలని కోరడంతో చాలాసార్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసినా ఒక్క రూపాయి బడ్జెట్ కూడా కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ప్రతినెల రూ. 7వేల కోట్ల అప్పులను చెల్లిస్తూ, ఆరు గ్యారంటీలలో భాగంగా ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ. 500కే గ్యాస్ తో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ఎన్నో ఇబ్బందులు ఉన్నా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో, బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, మంత్రులు, తనపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, మాజీ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, కౌన్సిలర్లు సైదుమియా, ఆజ్మీరా వంశీ, చిల్లా విజయభారతి, గందె పద్మ, మొగిలి లక్ష్మి, నీరుడు ఉపేంద్ర, సోని బాయి కోరి, ఉల్లింగ విజయలక్ష్మి, కోర్లపాటి శివకిరణ్, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, హసీనా, సర్పంచులు పాయం స్వాతి, వల్లాల మంగమ్మ, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భోళ్ల సూర్యం, మండల రాము, నాయకులు గందె సదానందం, వెంకన్న, చంద్రశేఖర్, మడుగు వెంకటలక్ష్మి, గాలిపల్లి స్వరూప, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి...)



పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, స్థానిక వ్యక్తిని కాదని ఇతర ప్రాంతాలకు చెందిన వారిని ఇక్కడ తీసుకొచ్చి పోటీ చేయించాలని చూస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి వారి ఆటలు కట్టిస్తామని హెచ్చరించారు. వెన్నుపోటు దారులకు సరైన గుణపాఠం చెప్తామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన తీరు అధ్వానంగా ఉండడంతో ప్రజా వ్యతిరేకత పెరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వానికి కార్యకర్తలకు ఉందన్నారు. ఇక్కడ నుండి పోటీ చేసేది ముమ్మాటికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నేనని, ఆమె గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండా నేనని తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నాడని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రనాయకత్వం ఇచ్చిన సభ్యత్వ నమోదు టార్గెట్ ను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఉండాలని కాంగ్రెస్ వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ఎండగాడుతూ నిత్యం ప్రజల్లో తిరగాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇప్పటికైనా గ్రూపులను వీడి పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. గ్రూపులను ప్రోత్సహించేవారు వెన్నుపోటు దారులు ఎవరైనా ఉంటే స్వయంగా నా దృష్టికి తీసుకురావచ్చన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వలను అందరి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీ ఇచ్చిన ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు ఇల్లందులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు, మాజి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి చాడ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బానోత్ హరిసింగ్ నాయక్, లక్కినేని సురేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్, ఆజ్మీరా బావ్ సింగ్, ఎస్ రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ, శీలం రమేష్, జబ్బార్, భవాని, తోట లలిత శారద, గిన్నారపు రాజేష్, పాబోలు స్వాతి, పాబోలు మణి కిరణ్, జెకె శ్రీను, నెమలి ధనలక్ష్మి, దేవిలాల్ నాయక్, సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**పాల్వంచ, జూన్ 21, ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ శ్రీనివాస్ కాలనీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు, వివిధ శాఖల ప్రతినిధులు, 11వ బెటాలియన్ సభ్యులు పాల్గొని యోగా సాధన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ శ్రీమతి లలిత కుమారి మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కల్నల్ ఎస్.కే. భద్ర \(జిల్లా కమాండెంట్ ఆఫీసర్, భద్రాద్రి\-ఖమ్మం జిల్లాలు\), పరంధామరెడ్డి డీవైఎస్వో, డాక్టర్ జి. యుగంధర్ రెడ్డి జిల్లా ఒలింపిక్ మరియు టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు, వై. వెంకటేశ్వర్లు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మహీధర్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి, శ్రీమతి అనురాధ టీజీ టిడబ్ల్యూఆర్‌డీసీ ప్రిన్సిపాల్, శేఖర్ \(డీఈటీ\-కేటీపీఎస్\), రామదాస్ \(డీఈ\-కేటీపీఎస్\), ఉషశ్రీ ప్రదీప్, పీడీ శ్వేత, నాగేంద్ర, కళ్యాణ్, డేనియల్, ఉదయ్ కుమార్, యోగా గురువులు జీనత్, సింధు, రాధిక తదితరులు పాల్గొన్నారు. యోగాభ్యాసాలతో పాటు ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# చినుకు పడితే చీకటేనా..?

(మొదటి పేజీ తరువాయి...)

చేస్తోందని చెబుతున్నారు. తరచూ మరమ్మతులు చేపడుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని విమర్శిస్తున్నారు.

### ››› ఉక్కపోతలో ఉక్కిరిబిక్కిరి

ఇటీవల జిల్లాలో నెలకొన్న తీవ్ర ఉక్కపోత పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయాలు కార్మిక కుటుంబాలకు మరింత ఇబ్బందిగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు నిలిచిపోతే గంటల తరబడి పునరుద్ధరణ జరగడం లేదని వాపోతున్నారు. రాత్రి 10 గంటల తర్వాత విద్యుత్ సరఫరా నిలిచిపోతే తెల్లవారుజాము వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు.

చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. విద్యుత్ లేక ఫ్యాన్లు పనిచేయకపోవడంతో పాటు దోమల బెడద అధికమవుతోందని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. రాత్రంతా నిద్రపట్టక కుటుంబ సభ్యులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెబుతున్నారు. మరుసటి రోజు విధులకు హాజరయ్యే కార్మికుల ఆరోగ్యంపై కూడా దీని ప్రభావం పడుతోందని అంటున్నారు.

### ››› ఒకప్పుడు ఆదర్శంగా ఉన్న విద్యుత్

### సరఫరా

గతంలో సింగరేణి కాలనీల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేదని సీనియర్ కార్మికులు గుర్తు చేస్తున్నారు. ఎక్కడైనా లోపం తలెత్తినా వెంటనే సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించేవారని చెబుతున్నారు. ప్రస్తుతం మాత్రం చిన్న లోపాలు కూడా గంటల తరబడి కొనసాగుతున్నాయని ఒకప్పుడు ఆదర్శంగా నిలిచిన సింగరేణి విద్యుత్ నిర్వహణ వ్యవస్థ క్రమంగా బలహీనపడుతోందని అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా సంబంధిత అధికారులు వేగంగా స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నారని కానీ సింగరేణి కాలనీల్లో మాత్రం అదే స్థాయి స్పందన కనిపించడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలు కూడా గంటల తరబడి కొనసాగడం వెనుక కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు.

### ››› ప్రశ్నించని యూనియన్లు..

గతంలో కార్మికుల సమస్యలపై వెంటనే స్పందించే కార్మిక సంఘాలు ప్రస్తుతం మౌనం పాటిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాలనీల్లో విద్యుత్ సమస్యలు తీవ్రమవుతున్నప్పటికీ యూనియన్ నాయకత్వం స్పందించడం లేదని పలువురు కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కార్మికుల ప్రాథమిక సమస్యలపై పోరాడాల్సిన సంఘాలు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కార్మిక కాలనీల్లో తరచూ విద్యుత్ అంతరాయాలు చోటుచేసుకుంటుండగా అధికారుల నివాస ప్రాంతాల్లో మాత్రం ఇటువంటి సమస్యలు తక్కువగా ఉంటున్నాయనే అభిప్రాయం కార్మికుల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

### ››› శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్

విద్యుత్ అంతరాయాలకు కారణమవుతున్న సాంకేతిక లోపాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కార్మికులు సూచిస్తున్నారు. ఏరియాల వారీగా ప్రత్యేక ఫీడర్లు, ప్రత్యేక పీడర్లు ఏర్పాటు చేస్తే లోపాలను త్వరగా గుర్తించి పరిష్కరించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రతి చిన్న మరమ్మతు కోసం మొత్తం ప్రాంతానికి విద్యుత్ నిలిపివేసే పరిస్థితిని మార్చాలని కోరుతున్నారు.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యుత్ అంతరాయాలు మరింత పెరిగే అవకాశం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కూడా నిర్వహణ సిబ్బందిని అందుబాటులో ఉంచి అత్యవసర మరమ్మతులు చేపట్టాలని, కార్మిక కాలనీల్లో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ములకలపల్లి, జూన్21, (ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పలు గ్రామాలు, పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు, ప్రాణాయామాలు చేసి యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు.మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యేక శిబిరంలో వీరభద్రాసనం వంటి ఆసనాలను ప్రదర్శించారు. యోగా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యానికి దోహదపడుతుందని నిర్వాహకులు వివరించారు. మూకమామిడి గ్రామపంచాయతీలో కూడా యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి యువకులతో కలిసి యోగాసనాలు వేసి యోగా ప్రాధాన్యతను వివరించారు. అనంతరం అమృత్ సరోవర్ చెరువు గట్టు వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. యోగా శరీర, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. జగన్నాధపురం పంచాయతీ చింతపేట గ్రామంలోని మానస సరోవరం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ పాల్గొని గ్రామస్థులతో కలిసి ఆసనాలు, ప్రాణాయామం చేశారు. యోగా ఒత్తిడిని తగ్గించి ఆరోగ్య సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. తిమ్మంపేట పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా యోగాసనాలు చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా శరీరం, మనస్సు, ఆత్మ సమతుల్యతకు దోహదపడుతుందని హెడ్‌మాస్టర్ బి. శంకర్ పేర్కొన్నారు.దని హెడ్‌మాస్టర్ బి. శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో,బిజెపి మండల అధ్యక్షులుగుగులోత్ శంకర్ నాయక్, ఎస్ఎంసి సభ్యులు పద్దం నరసింహారావు (బుజ్జి), తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, గొడ్లరాజు, పూనెం నవీన్ కుమార్, సాయిల శ్రీనివాస్, పాలకుర్తి ప్రసాద్, బానోత్ మల్లేష్, గుగులోత్ గోపి, తాటి సత్యం (ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ), వినీత్, కిసరి గోపాలరావు, మెచ్చా నాగేశ్వరావు, రింగు బాలకృష్ణ, వేముల రాజా, కణితి రమేష్, దేవల్ల శేషు, సున్నం కమల, గడ్డం వెంకటేష్, కొండ్రం శ్రీను, కోర్సా సాగర్, కూరం రామకృష్ణ, హెడ్‌మాస్టర్ తిమ్మపేట, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు, పంచాయతీ సిబ్బంది.

# గ్రామాభివృద్ధిపై ఎమ్మెల్యేతో భేటీ

**చర్ల, జూన్ 21:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకుడు ఇందుల రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్ తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ .తెల్లం వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా దానవాయిపేట పోడు భూములకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



వివరించారు. వ్యవసాయ పనుల కోసం రాకపోకలు సాగించడం, పంటలకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు తరలించడం కష్టసాధ్యంగా మారిందని పేర్కొంటూ రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.అదేవిధంగా గ్రామంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా సైడ్ డ్రైన్ల నిర్మాణంతో పాటు కొత్త సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇందుల రమేష్‌బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, ఆర్ కొత్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రవికుమార్ , కృష్ణార్జునరావు ,వార్డు మెంబర్లు,కాక నరసింహారావు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ అర్జున్‌రావు, వార్డు సభ్యులు, కాక నరసింహారావు, ఇతర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు,పరిష్కార మార్గాలపై అవగాహన సదస్సునీ విజయవంతం చేయండి

- భద్రాచలం ఆదివాసి సమితి కమిటీ పిలుపు



**భద్రాచలం టౌన్, జూన్ 21 ,ప్రజాజ్యోతి** ఆదివాసి సమితి, ఆదివాసి అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలో నేడు జరిగే భూ భారతి–భూ సమస్యలు, పరిష్కార మార్గాలపై అవగాహన సదస్సునీ విజయవంతం చేయాలని సంఘం ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ అన్నారు. భద్రాచలంలో ఆదివారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో ఏజెన్సీ ఏరియాకు చెందిన భూ సంరక్షణ చట్టాలు, హక్కులు, వాటి పరిరక్షణకు ఏజెన్సీ గిరిజనులకు ఉన్న హక్కులను వివరించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు భూ చట్టాల న్యాయ నిపుణులు, భూ భారతి చట్టం రూపకర్త అయిన భూమి సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ఆదివాసి నాయకులు,రైతులు, హక్కుల సంఘ నాయకులు హాజరై విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసం ఆనంద్ కుమార్, భద్రాచలం ఆదివాసి సమితి ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం,సీనియర్ ఆదివాసి నాయకులు మరియు పెద్దలు తెల్లం రమణయ్య, చిచ్చడి సత్యనారాయణ మూర్తి, కోర్సా చిన్నబాబుదొర పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం అన్నప్రసాద కార్యక్రమం



**చర్ల, జూన్ 21(ప్రజా జ్యోతి ):** ఫాదర్స్ డే సందర్భంగా తన తండ్రి స్వర్గీయ మీసాల శ్రీరాంమూర్తి జ్ఞాపకార్థం మీసాల శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు, బంధువులు, మిత్రులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తండ్రి చూపిన విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.స్వర్గీయ శ్రీరాంమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సమాజ సేవే ఆయనకు నిజమైన నివాళి అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుటుంబ సభ్యులను అభినందిస్తూ తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల ద్వారా నిలబెట్టడం అభినందనీయమని అన్నారు.

## పంట కొనుగోలు ప్రకటనను ఉపసంహరించుకోవాలి: ఏఐకేఎంఎస్

- జూన్ 29న ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నాకు పిలుపు

**టేకులపల్లి,జూన్ 21,ప్రజాజ్యోతి:** పంటల కొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు రైతు భరోసా బకాయిలను చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఏఐకేఎంఎస్ టేకులపల్లి మండల కార్యవర్గ సమావేశం గుగులోత్ రామచంద్రు అధ్యక్షతన బద్దుతండలో ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కల్తి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి భూక్య హార్జ్యతో పాటు పలువురు రైతు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలకు వెంటనే బకాయి చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 29న టేకులపల్లి మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ప్రకటించారు. మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. యాప్ తో సంబంధం లేకుండా రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులను సరఫరా చేయాలని, నకిలీ ఎరువులు, విత్తనాల విక్రయాలను అరికట్టాలని, లైసెన్స్ లేని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సన్నాల బోనస్ లపై పరిమితులు విధించడం అన్యాయమని పేర్కొన్నారు.రోల్లపాడు చెరువు ను రిజర్వాయర్ గా అభివృద్ధి చేసి సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల నీటితో నింపాలని,ఎడమ కాలువ మరమ్మతులు చేపట్టాలని, ముర్రేడు వాగుపై చెక్ డ్యామ్ నిర్మించి మురుట్ల చెరువుకు వరద నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రసాయన ఎరువుల ధరలను తగ్గించడంతో పాటు పంట మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.రైతు బీమా పథకం ప్రతి రైతుకు అందేలా వ్యవసాయ అధికారులు బాధ్యత తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో భూక్య నర్సింగ్, బాబు, వెంకట్రాం, స్వామి, కిరియా తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా యోగా దినోత్సవం

**చర్ల, జూన్ 21:(ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు మల్లాది శ్రీరామమూర్తి , కీర్తి సురేష్ పాల్గొని యోగా సాధనపై అవగాహన కల్పించారు.పాల్గొన్న వారితో శరీర సంచలన వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, తాడాసనం, అర్ధ చక్రాసనం, అర్ధకటి చక్రాసనం తదితర యోగాసనాలతో పాటు పలు వినోదాత్మక ఆటలు నిర్వహించారు. అలాగే కపాలభాతి, భస్త్రిక, ఉజ్జయి, నాడీ శోధన, భ్రమరి, ఓంకార ధ్యానం వంటి ప్రాణాయామాలను అభ్యసింపజేశారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, శ్వాస, మనస్సు, ఆత్మల మధ్య సమన్వయాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా



చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కార మార్గమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యోగా సాధకులు, యువత యోగా సాధనలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కెటిపిఎస్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**టేకులపల్లి,జూన్ 21,ప్రజాజ్యోతి:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కెఓసిలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెఓసి మేనేజర్ శ్రీనివాస్ హాజరై యోగా ప్రాముఖ్యతపై మాట్లాడారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శరీరాన్ని బుద్ధితో, బుద్ధిని మనసుతో,మనసును ఆత్మతో,ఆత్మను పరమాత్మతో ఐక్యం చేయడమే యోగ పరమార్థమని తెలిపారు.శారీరక, మానసిక ఆరోగ్యాల సాధనకు యోగ ఉత్తమ మార్గమని పేర్కొన్నారు.యోగ సాధన ద్వారా ఇంద్రియాలను అదుపులో ఉంచి, చిత్తాన్ని భగవత్ చైతన్యంతో అనుసంధానం చేయడం ద్వారా ఏకాగ్రత పెరిగి, ఆత్మసాక్షాత్కారానికి దోహదపడుతుందని వివరించారు.యోగ సాధన వల్ల శారీరక సామర్థ్యం పెరగడంతో పాటు శరీర ఆకృతి మెరుగుపడు తుందని,బరువు నియంత్రణ,గుండె ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగ చేస్తే అనేక వ్యాధులకు దూరంగా ఉండటంతో పాటు పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యు. బ్రహ్మం, ఇ. రవికుమార్, జి. నాగేశ్వరరావు, ఎల్. అశోక్, కె. నరసింహారావు, గుర్తింపు సంఘం ప్రతినిధి కె. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి కె. సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## రెండు స్కూటీలలో తరలిస్తున్న 9.7 కేజీల ఎండు గంజాయి పట్టివేత



**భద్రాచలం టౌన్ , జూన్ 21 , ప్రజాజ్యోతి** భద్రాచలంలో ఆదివారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు రూ.6.60 లక్షలు విలువ చేసే 9.7 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు, సిబ్బంది కలిసి పాత ఆర్టీఏ కార్యాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక సుజుకి బర్గ్ మ్యాన్ స్ట్రీట్ స్కూటీ (నెంబర్ ప్లేట్ లేదు)ని ఆపి తనిఖీ చేయగా దానిలో 5.2 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ ఖాన్ , షేక్ షోయబ్ S/O రసూల్ లు ఒడిస్సా రాష్ట్రం కలిమెల నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. అలాగే వారి వెనకనే వచ్చిన ఇంకొక టీవీఎస్ జుపిటర్ స్కూటీని పరిశీలించి చూడగా అందులో 4.5 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది ఇట్టి గంజాయిని హైదరాబాద్ కు చెందిన )మోహిత్ కుమార్ యాదవ్, ఆనంద్ కుమార్ మిశ్రాలు ఒడిస్సా రాష్ట్రం మోటు నుంచి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. ఈ మొత్తం రెండు స్కూటీలలో లభ్యమైన 9.7 కేజీల ఎండు గంజాయిని, రెండు స్కూటీలను మరియు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ఎక్సైజు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ శివకుమార్, వీరబాబు , తిరుపతి,ఉపేందర్ డ్రైవర్ సాయి కుమార్ లు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో యోగా వేడుకలు



**చర్ల , జూన్ 21: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని తేగడలో శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు యోగా ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులతో క్రమశిక్షణతో కూడిన సూర్యనమస్కారాలు వివిధ యోగాసనాలు చేయించగా వాటి ప్రయోజనాలను ఉపాధ్యాయులు అరుణ, రాజేశ్వరి, శ్రావణి, శైలజ వివరించారు. "మన దేశం – మన కుటుంబం – మన యోగ" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.పాఠశాలలో నేర్చుకున్న యోగాసనాలను విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు నేర్పించారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి ఇళ్లలోనే యోగాసనాలు చేస్తూ తీసుకున్న ఫోటోలను పాఠశాల యాజమాన్యానికి పంపించారు. ఈ వినూత్న కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. సనాతన భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన యోగాను ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి యోగా చేస్తున్న చిత్రాలు ఆకట్టుకుంటుండగా, పాఠశాల పరిధిని దాటి ఇళ్లలోనూ యోగా సంస్కృతిని విస్తరింపజేసిన ఈ కార్యక్రమాన్ని పలువురు తల్లిదండ్రులు అభినందించారు.యోగా పట్ల ఆసక్తి పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

## తెలంగాణ ఆత్మగౌరవ పోరాట యోధుడు జయశంకర్ కు ఘన నివాళి

- జిపిఎస్ మైలారం పాఠశాలలో వర్ధంతి సందర్భంగా స్మరణ సభ



**ఆళ్ళపల్లి. జూన్21 (ప్రజాజ్యోతి )** తెలంగాణ సిద్ధాంత రూపకర్త, ప్రముఖ విద్యావేత్త, ప్రజా మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా జిపిఎస్ మైలారం పాఠశాలలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం నిర్వహించిన స్మరణ చిన్నారుల కు వివరిస్తూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన అందించిన సిద్ధాంతపరమైన బలం, చైతన్యం ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.జయశంకర్ కేవలం గొప్ప ఉపాధ్యాయుడే కాకుండా సమాజాన్ని అర్థం చేసుకునే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దిన మార్గదర్శి అని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను గుర్తించి వాటిని ఎదుర్కొనే శక్తిని కల్పించాలనే ఉన్నతమైన భావన ఆయనదని అన్నారు.విశ్వవిద్యాలయాల్లో ఆయన చేసిన సేవలు విశిష్టమైనవని, క్రమశిక్షణ, విలువలు, ప్రజాపక్ష దృక్పథం ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. సాధారణ జీవితం గడిపినా ఆలోచనల్లో అసాధారణుడైన జయశంకర్ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం జీవించిన అరుదైన మేధావి అని అభివర్ణించారు.నేటి యువతకు జయశంకర్ జీవితం ఆదర్శప్రాయమని, ఉద్యమాలు కేవలం ఆవేశంతో కాకుండా అవగాహన, చైతన్యం, నైతిక బలంతోనే విజయవంతమవుతాయని తెలంగాణ చరిత్ర నిరూపించిందన్నారు. ఆ చరిత్రలో జయశంకర్ పేరు ఎప్పటికీ చిరస్థాయిగా వెలుగొందుతుందని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.

# జ్యూడిషియల్ కోర్టులో ఘనంగా నేషనల్ యోగ డే వేడుకలు






**భద్రాచలం టౌన్, జూన్ 21 ప్రజాజ్యోతి:** భద్రాచలం జ్యూడిషియల్ కోర్టులో ఘనంగా నేషనల్ యోగ డే నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వక్తలు జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ బి శివ నాయక్, అడిషనల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ దుర్గ భవానీలు మాట్లాడుతూ యోగా సాధన చేయడం ద్వారా మనసును ప్రశాంతంగా ధ్యానం ద్వారా మనకున్న శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని అన్నారు. మానసిక వ్యక్తిత్వాన్ని పెంచుకొని ఆయురారోగ్యాలుతో అందరూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ యోగా, మెడిటేషన్ జిల్లా కోఆర్డినేటరు బాలకృష్ణ, భద్రాచలం కోఆర్డినేటరు సీతామహాలక్ష్మి , మేనేజరు వీరయ్య, న్యాయవాదులు అంబేద్కర్, తిరుమలరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, అరుణ్ చంద్, గౌతమ్ కుమార్, చందనలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కోఆర్డినేటరు సీతకుమారి ఆద్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల యోగాసనాలను వేపించి వారికి యోగ, మెడిటేషన్ గు రించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరుపమ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల వయసులో ఉన్నప్పుడు యోగసనాలు వేయడం వలన ఒత్తిడిని తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకడమిక్ ఇన్‌చార్జి నరేష్, క్యాంపస్ ఇన్‌చార్జి సందీప్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ యువజన నాయకుడు బొల్లి శేఖర్



**భద్రాచలం టౌన్ , జూన్ 21 , ప్రజా జ్యోతి** కాంగ్రెస్ యువజన నాయకులు బొల్లి శేఖర్ బీజాపూర్‌కు చెందిన ఇద్దరు నిరుపేద యువకుల ను ఆదుకొని తన మానవత్వాన్ని చాటుకున్నారు. బీజాపూర్ కు చెందిన ఇద్దరు యువకులు పొట్టకూటి కోసం విజయవాడ వలస వెళ్లి అక్కడ కొన్ని రోజులు పని చేసి తిరిగి తమ గ్రామానికి వెళ్లడానికి విజయవాడ నుంచి కొత్తగూడెం ట్రైన్‌లో ప్రయాణం చేస్తూ ఉండగా వీరు నిద్రిస్తున్న సమయంలో వీరు జేబులో ఉన్న 40,000 నగదు, మొబైల్స్ ఎవరో దొంగలించారు. వారు కొత్తగూడెం వచ్చాక లేచి చూడగా నగదు మొబైల్స్ లేవు ఏమి చేయాలో అర్థం కాక కొత్తగూడెం నుండి భద్రాచలం వరకు నడిచి వచ్చారు. భద్రాచలం నుంచి బీజాపూర్ వెళ్లడానికి పర్ణశాల రోడ్ లో నడిచి వస్తుండగా అటుగా వెళ్తున్న బొల్లి శేఖర్ గమనించి ఎక్కడికి వెళ్లాలని అడగగా వారు జరిగిన విషయం చెప్పారు వెంటనే స్పందించి నిన్న రాత్రి కాళికామాత గుడి దగ్గర వారికి భోజనం ఏర్పాటు చేసి అక్కడ పడుకోవడానికి ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం వద్దకు ఉదయం వెళ్లి అల్పాహారం పెట్టించి వారికి బీజాపూర్ వెళ్లే బస్సు మాట్లాడి కొంత నగదు ఇచ్చి వారి గ్రామానికి వెళ్లడానికి ఏర్పాట్లు చేశారు.

## కొత్తగూడెం–జగ్గయ్యపేట రోడ్డుకు జాతీయ హోదా కోరిన కూనంనేని



**కొత్తగూడెం, జూన్ 21 ( ప్రజాజ్యోతి )** కొత్తగూడెం నుంచి వైరా మీదుగా జగ్గయ్యపేట వరకు ఉన్న రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి లేఖలు అందజేశారు. సుమారు 100 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి కొత్తగూడెం వద్ద ఎన్‌హెచ్–30ను, జగ్గయ్యపేట వద్ద ఎన్‌హెచ్–65ను అనుసంధానిస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, హెవీ వాటర్ ప్లాంట్ వంటి పారిశ్రామిక సంస్థలకు ఈ మార్గం కీలకమని తెలిపారు. అలాగే భద్రాచలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు కూడా మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని వివరించారు. ఈ రహదారికి జాతీయ హోదా కల్పిస్తే బొగ్గు రవాణా సులభతరం కావడంతో పాటు తూర్పు, మధ్య తెలంగాణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుందని కూనంనేని పేర్కొన్నారు. ప్రాధాన్య ప్రాతిపదికన ప్రతిపాదనను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను కోరినట్లు తెలిపారు.

## అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే తల్లి శిశువు మృతి

- వనిజ కుటుంబానికి 25 లక్షలు చెల్లించాలి
- సంఘటనకు బాధ్యుణ్ణి చేస్తూ జిల్లా వైద్యాధికారిని సస్పెండ్ చేయాలి
- గుండాల హాస్పిటల్కు డాక్టర్ తో పాటు అంబులెన్స్ ను వెంటనే నియమించాలి
- పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు



**గుండాల జూన్ 21 ప్రజా జ్యోతి** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన చాట్ల వణిజ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేజీగా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి మృతి కల్పించాలని , బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు డిమాండ్ చేశారు. ఆదివారం మృతురాలి స్వగ్రామమైన శంభుని గూడెం వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపాన్ని తెలియజేసిన అనంతరం గుండాల్లో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆదివాసి గిరిజన బాలింత చావుకు కారణమైన బాధ్యులపై కేసు నమోదు చేసి శిక్షించాలని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగ వైఫల్యం వల్లే ఈ హత్య జరిగిందని దీనికి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తూ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, ముందస్తు చర్యలు లేని కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం జరుగుతాయని , ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముందస్తు చర్యలు లేని కారణంగానే ఈ ఘటన జరిగిందని ఈ ఘటనకు మృతురాలికి వైద్యం చేసిన సిబ్బందితోపాటు జిల్లా యంత్రాంగాన్ని సస్పెండ్ చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మెడిసిన్ సీటు వచ్చి వెళ్లిన మూడు నెలలుగా గుర్తుకు రాలేదా, అంబులెన్స్ గుండాల నుండి ఇల్లందు తరలిస్తుంటే ఏం చేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. వీటి అన్నిటికీ ప్రభుత్వ విధానాలు, సమర్థత పాలన నిదర్శనం అన్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉండడమే కాక వారం రోజుల్లోగా కుటుంబానికి న్యాయం జరగని ఎడల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ముందు పోరాటం చేస్తామన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు తెల్లం భాస్కర్, గడ్డం వీరన్న, తిరు కొల్లూరి రాము, నిట్ట రాములు, మంజు భార్గవి, ఆఫీస్, నరసింహారావు, పి లలిత, మోకాళ్ళ వీరస్వామి, సుధాకర్, కృష్ణగుగ్గిల రామయ్య, సయ్యద్ అజ్జు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబాన్ని మృత్యువు వెంటాడింది...

- రెండు నెలల క్రితం తండ్రి... ఇప్పుడు కొడుకు, కోడలు, మనడు
- ఒకే కుటుంబంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి
- శోకసంద్రంలో వెంకటేశ్వరకాలనీవాసులు





**భద్రాచలం టౌన్, జూన్ 21 ప్రజాజ్యోతి**

భద్రాచలంలోని వెంకటేశ్వర కాలనీ మొదటివీధిలో నివాసం ఉండే దూడల శ్రీనివాస్ కుటుంబంను మృత్యువు వెంటాడుతోంది. నెల క్రితం తండ్రి మరణించగా, ఆదివారం ములకలపల్లి మండలం మాధారం అటవీ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో కొడుకు, కోడలు, మనవడు మృతి చెందగా భార్య సైతం కాలు విరిగి చికిత్స పొందుతోంది. దీంతో కాలనీ అంతా శోకంద్రంలో మునిగిపోయారు. భద్రాచలంలో లైన్ ఇన్స్పెక్టరుగా పని చేసిన దూడల శ్రీనివాస్ అందరికి సుపరిచుడు. రెండు నెలల క్రితమే ఆయన మరణించారు. ఆయన ఉద్యోగంను కుమారుడు సాయికి ఇప్పించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలో బంధువుల ఇంటికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా మాధారం అటవీ ప్రాంతంలో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో కొడుకు సాయి, కోడలు సంధ్య, మనవడు మోక్షిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లికి సైతం తీవ్ర గాయాలై కాలు విరగడంతో పాల్వంచ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పట్టణంకు చెందిన గాదె మాధవరెడ్డితో పాటు విద్యుత్తు శాఖ ఉద్యోగులు, కాలనీవాసులంతా అధిక సంఖ్యలో టాటిన పాల్వంచలోని వైద్యశాలకు వెళ్లి వారి మృతదేహాలను సందర్శించడంతో పాటు వారితో తమకున్న అనుబంధాన్ని నెమరవేసుకున్నారు. కాలనీవాసులంతా సైతం ఒకే కుటుంబంలో రెండు నెలల కాలంలో నలుగురు మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలంలో సైతం ఈ వార్త దావానంలా వ్యాపించడంతో ఇంతటి ఘోరం చోటు చేసుకోవడం పట్ల పట్టణవాసులంతా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన



**భద్రాచలం టౌన్, జూన్ 21, ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ఆదివారం ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. కల్యాణం అనంతరం కల్యాణంలో పాల్గొన్న వారికి స్వామి వారి దర్శనంతో పాటు అన్నప్రసాద సౌకర్యంను దేవస్థానం కల్పించింది.

## చాట్ల వనిజ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ క్రేజీయా చెల్లించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీ నాయకులు డిమాండ్



**గుండాల. జోన్ 21 ప్రజా జ్యోతి** వైద్యుల నిర్లక్ష్యానికి గురైన చాట్ల వనజ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గేజా చెల్లించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో న్యూ డెమోక్రసీ పార్టీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నడుము కోసి పార్టీ నాయకులు కోరం సీతారాములు అధ్యక్షత వహించగా, మాస్ లైన్ నాయకులు కొమరం శాంతయ్య, నో డెమోక్రసీ నాయకులు బచ్చలి సారయ్య, టిఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న, సిపిఐ నాయకులు, తుడుం దెబ్బ నాయకులు శ్రీనివాస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వాగబోయిన చంద్ర, సిపిఎం నాయకులు జోగ రాజేష్, టిడిపి నాయకు లు తోలం సాంబయ్య, టీజేఎస్ నాయకులు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు సత్యం లు మాట్లాడుతూ వైద్యుల నిర్లక్ష్యం మూలంగా తల్లి బిడ్డలు మరణించారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వనిజ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగ భృతి కల్పించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల హాస్పిటల్ గా మార్చి పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలని తద్వారా ఏజెన్సీలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. చాట్ల వనజ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఈసం పాపారావు, న్యూ డెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పరిశిక రవి, ఉపేందర్, ఈసం కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు తెల్లం భాస్కర్, నిట్ట రాములు, ఏలూరులో బుచ్చి రాములు, మాస్ లైన్ నాయకులు ఈసం శంకర్, పూణేమ్ మంగయ్య, పూణ్యం లక్ష్మయ్య, కోడూరు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లేని దవాఖాన...
# ప్రజల ప్రాణాలు గాలిలో!

- సస్పెండ్ చేశారు... ప్రత్యామ్నాయ నియామకం మరిచారు
- ముందస్తు చర్యలు ఎక్కడ..?
- ఘటనల తర్వాతే అధికారుల హడావిడి ఎందుకు..?




**గుండాల, జూన్ 21 (ప్రజాజ్యోతి):** ఆసుపత్రి ఉంది... రోగులు ఉన్నారు... కానీ వైద్యం చేసే డాక్టర్ ఎక్కడ? ఇది ఏదో పొడుపు కథ కాదు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న చేదు వాస్తవం. వైద్య రంగం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని ప్రభుత్వాలు గొప్పలు చెబుతున్నా, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రం కనీస వైద్య సేవలు కూడా అందని పరిస్థితి నెలకొంది. అత్యవసర సమయంలో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వంద కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోంది. జిల్లాలోని అత్యంత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండల కేంద్రం చుట్టూ దాదాపు 60 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజలందరికీ గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒక్కటే ప్రధాన ఆధారం. మెరుగైన వైద్య సేవల కోసం భద్రాచలం, కొత్తగూడెం లేదా ఇతర పట్టణాలకు 100 నుంచి 120 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తే ప్రజల కష్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల గర్భిణి కల్పన, ఆమె చిన్నారి మృతి చెందిన విషాద ఘటన జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటన తర్వాత అధికారులు స్పందించి చర్యలు చేపట్టినప్పటికీ, అసలు సమస్యల పరిష్కారంపై మాత్రం స్పష్టత కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు వైద్యుల పోస్టులు మంజూరై ఉన్నప్పటికీ, అవి ఎప్పుడూ పూర్తిస్థాయిలో భర్తీ కాలేదని తెలుస్తోంది. మూడు నెలల క్రితం ఒక వైద్యుడు మెడికల్ లీవ్‌పై వెళ్లగా, ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మరో వైద్యుడిని సస్పెండ్ చేయడంతో ప్రస్తుతం ఆసుపత్రి వైద్యుల్లేని పరిస్థితికి చేరుకుంది. అదేవిధంగా పది రోజుల క్రితం బదిలీపై వెళ్లిన స్టాఫ్ నర్సుల స్థానాల్లో కొత్తవారిని నియమించకపోవడం, కనీసం తాత్కాలిక నియామకాలు చేపట్టకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ఘటన జరిగిన తర్వాత మాత్రమే ఖాళీల భర్తీపై అధికారులు దృష్టి సారించడం సరికాదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఘటనలు జరిగిన తర్వాత హడావుడిగా చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తుగా వైద్య సదుపాయాలు కల్పించి ఉంటే ఇలాంటి విషాదాలు నివారించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రాణాలకు విలువనిస్తూ గుండాలలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు, వైద్యుల నియామకం, ఖాళీ పోస్టుల భర్తీ, అత్యవసర వైద్య సేవల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గుండాల ప్రజల ప్రశ్న ఒక్కటే... "ఘటన జరిగిన తర్వాత చర్యలా...? లేక ఘటన జరగకుండా ముందస్తు ప్రణాళికలా...?". ఈ ప్రశ్నకు ప్రభుత్వం, వైద్య శాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పూకంటి రవి కుమార్

**ములకలపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా నివసిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పూకంటి రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు పాల్వంచ, కొత్తగూడెం వంటి దూర ప్రాంతాల నుంచి విధులకు రావడం వల్ల గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులు ప్రభావితమవుతున్నాయని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా నివసించకపోవడం వల్ల ప్రజలకు, అధికారులకు మధ్య దూరం పెరిగి, సాధారణ ప్రజలు తమ పనుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు, మురుగునీటి సమస్యల పరిష్కారం, దోమల నివారణ వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని చెప్పారు. మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, స్థానికంగా నివసించని కార్యదర్శులపై తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చనగాని వినోద్, నాగబాబు, ముదిగొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేసిన పోలీస్ సిబ్బంది

♦ తనిఖీలో పాల్గొన్న సీఐ ఎల్లయ్య




**అశ్వాపురం, జూన్ 20, ప్రజాజ్యోతి** అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీలు చెప్పట్టారు. ఈ తనిఖీలో భాగంగా . అశ్వాపురం సీఐ సిహెచ్ ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలను ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వద్దని అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్డు పైకి తీసుకొస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని సీఐ ఎల్లయ్య సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అనంతయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తడికలపూడిలో రహదారిపై నిల్వ నీరు.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

● కార్యదర్శి ఎవరో గ్రామస్తులకు తెలియదంటూ ఆవేదన



**టేకులపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని తడికలపూడి గ్రామం బొడ్రాయి బజార్ ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి మొత్తం నీటితో నిండిపోయి చెరువును తలపించేలా మారడంతో పాదచారులు, చిన్నారులు, వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం,వర్షపు నీటి నిల్వ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి నియమితు లైన కార్యదర్శి ఎవరో కూడా చాలామంది గ్రామస్తులకు తెలియని పరిస్థితి నెలకొందని వారు ఆరోపిస్తున్నారు.నిల్వ నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో రహదారిపై నీరు నిల్వ ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటు న్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి,రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# మరో రామదాసు రావాలా..?

- ప్రకటనలు పూర్తయ్యాయి
- నిధులు విడుదల య్యాయి
- మరి పనులు ఎప్పుడు మొదల వుతాయి..?

**దక్షిణ అయోధ్యగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్యక్షేత్రంగా వెలుగొందుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరోసారి అభివృద్ధి చర్చల కేంద్రంగా మారింది. భక్త రామదాసు చరిత్రతో, శ్రీ సీతారాముల దివ్య సాన్నిధ్యంతో ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఈ పుణ్యక్షేత్రం అభివృద్ధి చెందాలని దశాబ్దాలుగా రామభక్తులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.351 కోట్ల మాస్టర్ ప్లాన్ భక్తుల్లో కొత్త ఆశలను రేకెత్తించినప్పటికీ, నెలలు గడుస్తున్నా పనులు టెండర్ల దశను దాటకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో భద్రాద్రి అభివృద్ధి అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి**
**(భూక్యా రంజిత్ నాయక్)**

భద్రాచలం పేరు వినగానే భక్తి, విశ్వాసం, త్యాగం, ఆధ్యాత్మికత గుర్తుకు వస్తాయి. భక్త రామదాసు తన జీవితాన్నే పణంగా పెట్టి ఆలయ నిర్మాణం కోసం చేసిన త్యాగగాథ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. నేడు అదే భద్రాద్రి మరోసారి అభివృద్ధి కోసం ఎదురుచూస్తుండటం భక్తులను కలచివేస్తోంది.

### ››› ఆశలు రేకెత్తించిన మాస్టర్ ప్లాన్

రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధికి రూ.351 కోట్లతో మాస్టర్ ప్లాన్ ప్రకటించడం, ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయడం భక్తుల్లో అపారమైన ఆశలు నింపాయి. యాదాద్రి తరహాలో భద్రాద్రి కూడా రూపురేఖలు మార్చుకుంటుందన్న ఆశాభావం వ్యక్తమైంది. ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, యాత్రికుల సౌకర్యాల మెరుగుదల, గోదావరి ఘాట్ల అభివృద్ధి వంటి అంశాలు భక్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

### ››› టెండర్ల దశలోనే నిలిచిన ప్రయాణం

అయితే ఆశలు చిగురించిన వేగంతో పనులు ముందుకు సాగడం లేదన్న భావన వ్యక్తమవుతోంది. తొలి విడత రూ.200 కోట్ల పనులకు పిలిచిన టెండర్లలో మొదట ఒక్క బిడ్ కూడా రాకపోవడం, రెండోసారి కేవలం ఒకే బిడ్ నమోదు కావడం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రస్తుతం వ్యవహారం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉన్నప్పటికీ, తుది నిర్ణయం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది.

### ››› మాస్టర్ ప్లాన్‌పై ఇంకా ముసుగు ఎందుకు..?

భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో లేకపోవడం చర్చకు దారితీస్తోంది. మేడారం, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల విషయంలో ప్రజెంటేషన్లు నిర్వహించిన ప్రభుత్వం, భద్రాచలం విషయంలో మాత్రం పూర్తి ప్రణాళికను బహిర్గతం చేయకపోవడం భక్తుల్లో సందేహాలకు తావిస్తోంది. అసలు ఏ పనులు చేపడతారు, ఎక్కడ చేపడతారు, ఎంతకాలంలో పూర్తి చేస్తారు అనే అంశాలపై స్పష్టత కోరుతున్నారు.

### ››› మార్పులు... చేర్పులు... సందేహాలకు కారణమా..?

మొదట ప్రకటించిన కొన్ని ప్రతిపాదనలు అనంతరం మారినట్లు సమాచారం వెలువడుతోంది. గోదావరి తీర అభివృద్ధి, సుదర్శన చక్రం స్నాన తీర్థం, ఇతర నిర్మాణాల విషయంలో మార్పులు చోటుచేసుకున్నాయన్న ప్రచారం సాగుతోంది. అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడిస్తే అపోహలకు తెరపడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ››› పుష్కరాలు సమీపిస్తున్న వేళ...

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి తరలిరానున్నారు. మరోవైపు వర్షాకాలం ప్రారంభమైంది. త్వరలో ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి వంటి ప్రధాన ఉత్సవాలు కూడా రానున్నాయి. ఈ నేపథ్యంలో అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభం కాకపోతే సమయాభావం సమస్యగా మారే అవకాశం ఉందని స్థానికులు, భక్తులు భావిస్తున్నారు.

### ››› ప్రతిపక్షాలకు అవకాశం కల్పించకూడదంటే...

భద్రాద్రి అభివృద్ధి అంశం రాజకీయ విమర్శలకు వేదిక కావడం ఎవరికీ ఇష్టం లేదు. కానీ ప్రకటనలు, శంకుస్థాపనలు జరిగి కూడా పనులు ప్రారంభం కాకపోతే సహజంగానే ప్రశ్నలు వస్తాయి. ప్రతిపక్షాలకు విమర్శించే అవకాశం కూడా ఏర్పడుతుంది. అందుకే ప్రభుత్వం తక్షణమే పరిస్థితిని సమీక్షించి, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, పనులకు స్పష్టమైన గడువులు ప్రకటించాలని భక్తులు కోరుతున్నారు.

### ››› మరో రామదాసు రావాలా..?

భక్త రామదాసు కాలంలో ఆలయ అభివృద్ధి కోసం ఒక వ్యక్తి తన జీవితాన్నే అంకితం చేశాడు. నేడు పరిస్థితులు మారాయి. ప్రభుత్వాలు ఉన్నాయి. నిధులు ఉన్నాయి. పరిపాలనా వ్యవస్థ ఉంది. అయినప్పటికీ భద్రాద్రి అభివృద్ధి కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం భక్తులను ఆలోచింపజేస్తోంది. "మరో రామదాసు రావాలా..? లేక ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కలలు త్వరలోనే సాకారమవుతాయా..?" అనే ప్రశ్న భక్తుల మనసుల్లో వినిపిస్తోంది.

### ››› భక్తుల ఆకాంక్ష ఒక్కటే

భద్రాద్రి అభివృద్ధి రాజకీయాలకు అతీతమైన అంశం. ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి, తెలంగాణ ఆధ్యాత్మిక గౌరవానికి సంబంధించిన విషయం. ప్రకటనలు జరిగాయి. శంకుస్థాపన పూర్తైంది. నిధులు కేటాయించారు. ఇప్పుడు భక్తులు ఎదురుచూస్తున్నది ఒక్కటే... పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

ఈ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకోవాలని రామభక్తులు కోరుతున్నారు.

భద్రాచలంతో ఈ ముగ్గురు మంత్రులకు ఉన్న అనుబంధం, జిల్లాపై ఉన్న అవగాహన, ప్రభుత్వంలో ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి టెండర్ల ప్రక్రియకు వేగం తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పుష్కరాల గడియారం మోగుతున్న వేళ భద్రాద్రి పిలుపు మరింత స్పష్టంగా వినిపిస్తోంది.

ఆ పిలుపుకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్పందించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తే అది కేవలం ఒక ఆలయ అభివృద్ధి మాత్రమే కాదు... కోట్లాది మంది రామభక్తుల విశ్వాసానికి ఇచ్చే గౌరవంగా నిలుస్తుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఫెర్టిలైజర్ వార్!

- సంస్థ ప్రతినిధులు, వ్యాపారికి మధ్య వాగ్వి వాదం?
- వచ్చిన విత్తనాలపై సంస్థ ప్రతినిధుల విచా రణ?
- బిల్లులను చూపించని ఓ వ్యాపారి?
- కొత్త బస్టాండ్ వద్ద జరి గిన ఘటన అనే ప్రచారం?
- పూర్తి స్థాయిలో విచా రణ తప్పదా?



**ఇల్లందు, జూన్ 21 (ప్రజా జ్యోతి)** ఇల్లందు పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఓ విత్తనాలు, ఎరువుల దుకాణంలో చోటుచేసుకున్న పరిణామాలు ప్రస్తుతం రైతులు, వ్యాపారులు, వ్యవసాయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. ప్రముఖ విత్తన సంస్థకు చెందిన ప్రతినిధులు ఇటీవల ఆ దుకాణాన్ని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన విత్తనాల వివరాలను పరిశీలించినట్లు తెలుస్తుంది. దింతో సంస్థ ప్రతినిధులు, సంబంధిత వ్యాపారి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగినట్లు పట్టణంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ ఘటన వెనుక అసలు కారణాలు ఏమిటనే అంశంపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### »» విత్తనాల వివరాలపై ఆరా..!

వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు విక్రయిస్తున్న విత్తనాల నాణ్యత, సరఫరా విధానం, బ్యాచ్ నంబర్లు, నిల్వ వివరాలపై సంస్థ ప్రతినిధులు ఆరా తీసినట్లు సమాచారం. ముఖ్యంగా సంస్థ పేరుతో విక్రయిస్తున్న విత్తనాల మూలాలు, సరఫరా మార్గాలపై వారు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో దుకాణంలో ఉన్న కొన్ని విత్తన సంచులకు సంబంధించిన వివరాలు కోరినట్లు సమాచారం.

### »» బిల్లులపై వివాదం..?

సంస్థ ప్రతినిధుల పరిశీలనలో భాగంగా సంబంధిత విత్తనాలకు సంబంధించిన కొనుగోలు బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, ఇతర ధ్రువపత్రాలను చూపించాలని సంస్థ ప్రతినిధులు కోరినట్లు సమాచారం. అయితే ఆ సమయంలో పూర్తి వివరాలు అందుబాటులో లేవని, వెంటనే చూపించలేదని ప్రచారం జరుగుతుంది. ఇదే అంశం ఇరువర్గాల మధ్య వివాదానికి దారితీసినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

### »» మాటామాటా పెరిగి వాగ్వివాదం..?

విత్తనాల వివరాల విషయంలో మొదలైన చర్చ క్రమంగా వేడెక్కి వాగ్వివాదానికి దారితీసినట్లు సమాచారం. సంస్థ ప్రతినిధులు నిబంధనల ప్రకారం వివరాలు అడిగామని చెబుతుండగా, వ్యాపారి మాత్రం తమ వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని, అనవసరంగా ఇబ్బంది పెట్టారని అభిప్రాయపడినట్లు తెలుస్తుంది. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు ప్రచారం జరుగుతుంది.

### »» రైతుల్లో ఆందోళన..?

ఇటీవలి కాలంలో నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల విక్రయాలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన రైతుల్లో ఆందోళనకు గురి చేస్తుంది. రైతులు కొనుగోలు చేస్తున్న విత్తనాల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు విత్తనాలేనా? సరైన మార్గంలో సరఫరా అయ్యాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై స్పష్టత రావాల్సి ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

### »» అధికారుల దృష్టికి చేరిందా..?

ఈ ఘటన వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి చేరినట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి విచారణ ప్రారంభమైందన్న సమాచారం బయటకు రాలేదు. ఒకవేళ ఆరోపణలు నిజమైతే సంబంధిత రికార్డులు, స్టాక్ వివరాలు, విక్రయాలపై సమగ్ర పరిశీలన జరగాల్సి ఉంటుందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

### »» పూర్తి స్థాయి విచారణ అవసరమే..!

ఓ వ్యాపారి వద్ద ఉన్న విత్తనాల మూలాలు, బిల్లుల లభ్యత, సంస్థ ప్రతినిధుల ఆరోపణలు, జరిగిన వాగ్వివాదం వంటి అంశాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు కోరుతున్నారు. వాస్తవాలు వెలుగులోకి వస్తే రైతుల్లో నెలకొన్న అనుమానాలకు తెర పడే అవకాశం ఉంది. అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా కార్యకలాపాలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### »» నిజాలు నిగ్గు తేలాల్సిందే..?

కొత్త బస్టాండ్ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం ఇల్లందు వ్యవసాయ, వ్యాపార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వాస్తవానికి ఇది సాధారణ తనిఖీనా? లేక మరేదైనా అక్రమాలపై అనుమానాలతో జరిగిన పరిశీలనా? అనే ప్రశ్నలకు సమాధానం దొరకాల్సి ఉంది. సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి నిజానిజాలు బయటపెడితేనే ఈ వివాదానికి పూర్తి విరామం పడే అవకాశం ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సముద్రాల గాయత్రి



**కొత్తగూడెం, జూన్ 21 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సముద్రాల గాయత్రిని పార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. నియామక పత్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి, సీనియర్ నాయకుడు జీవీకే మనోహర్, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహిళలను మరింతగా సంఘటితం చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. జిల్లాలో మండల, నియోజకవర్గ స్థాయిలో మహిళా కమిటీలను బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి పనిచేస్తానన్నారు. గాయత్రి నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



**ములకలపల్లి, జూన్21,(ప్రజాజ్యోతి):** మండలం జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో సూర్య స్వచ్ఛంద సేవా సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని జగన్నాథపురం పంచాయతీ సర్పంచ్ కుంజా వినోద్ ప్రారంభించారు. గ్రామ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు ఏర్పటు చేసి సంస్థ భాద్యులను అభినందించారు. అనంతరం ఉచిత నేత్ర వైద్య శిబిర నిర్వాహకులను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్, రామాచారి, వెల్కమ్ వెంకటేష్, యన్ యస్ యు ఐ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుంట్రు సాయి,నవీన్ పాల్గొన్నారు.

## మొహరం పండుగ త్యాగానికి ప్రతీక : సాబీర్ పాషా

**కొత్తగూడెం, జూన్ 21 ( ప్రజాజ్యోతి )** మొహరం పండుగ త్యాగానికి, సత్యానికి ప్రతీక అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. మొహరం పండుగ సందర్భంగా ఆదివారం పాతకొత్తగూడెంలోని హజరత్ అలీ అబ్బాస్ ఆషూర్ కనాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం వేడుకలు మతసామరస్యానికి ప్రతీక గా నిలుస్తాయని, ప్రత్యేక ప్రార్థనలతో సమాజంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొంటాయని అన్నారు. భక్తులంతా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని సోదరభావంతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆషూర్ కనా కమిటీ నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో న యీమ్ ఖురేషి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పడాల భవాని, రామారావు, సాంబిరెడ్డి, ఇమ్రాన్, జమాలుద్దీన్, మొహమ్మద్ అలీ, జడల అరుణ పాల్గొన్నారు.




## మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన నైనిక రజువా





**కొత్తగూడెం, జూన్ 21 ( ప్రజాజ్యోతి )** అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే సందర్భంగా ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఆమె ఆదివారం పట్టణంలోని 15వ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ సీతారామ హనుమాన్ శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి యోగా గురువులకు అభినందనలు తెలిపారు. యోగా సాధనతో ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఫాదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ తండ్రి పేరుతో ఒక మొక్కను నాటండి అని పిలుపునిచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు అటవీ ప్రాంతాల్లో విత్తనాలు చల్లి హరితవనాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం గరిమెల్లపాడు సర్పంచ్ రాములకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో యువత, చిన్నారులు ముందుండాలని ఆకాంక్షించారు.

## ట్రాక్టర్ నాలుగు టైర్లు చోరీ



**చర్ల, జూన్ 21:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామంలో మరోసారి దొంగతనం ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబుకు చెందిన ట్రాక్టర్‌కు అమర్చేందుకు ఇటీవల కొనుగోలు చేసిన నాలుగు బీకేటీ టైర్లను ఇంటి వద్ద ఉంచగా, శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని అపహరించారు. ఇందల బుచ్చిబాబు మాట్లాడుతూ చోరీకి గురైన నాలుగు టైర్ల విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని వ్యవసాయ సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్‌కు కొత్త టైర్లు అమర్చేందుకు సిద్ధం చేసిన సమయంలో ఈ ఘటన జరగడం తనకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే గ్రామంలో ఇటీవల మరో దొంగతనం జరిగిన నేపథ్యంలో తక్కువ వ్యవధిలోనే మరోసారి చోరీ జరగడం గ్రామస్తుల్లో ఆందోళన కలిగిస్తోంది అని వరుస దొంగతనాలతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. పోలీసులకి సమాచారం ఇవ్వగా వివరాలు తెలుసుకున్న చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చోరీకి పాల్పడిన వారిని త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బీజేపీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్‌గా కస్తూరి సుధాకర్



**కొత్తగూడెం, జూన్ 21 ( ప్రజాజ్యోతి )** భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా కస్తూరి సుధాకర్‌ను నియమించారు. అలాగే జిల్లా కో–కన్వీనర్‌లుగా పంజాల రమేష్, దండా రామచంద్రరావులను నియమిస్తూ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కస్తూరి సుధాకర్, పంజాల రమేష్, దండా రామచంద్రరావులు తమకు బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాశ్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ ఈశ్వర్ ప్రగడ రామారావు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎండోమెంట్ సెల్ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.